# బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్...



-మటన్, చేపలకు పెరిగిన గిరాకీ
-ఇదే అదునుగా దోచేస్తున్న వ్యాపారులు
-కిలో మటన్ ధర రూ.1000 పైనే
-చేపలకు సైతం కిలోకు 50నుంచి 100 పెంపు
-కొలతల్లోనూ చేతివాటం ప్రదర్శిస్తున్న వ్యాపారులు
-అడ్డగోలు ధరలకు అడ్డుకట్టవేయాలని సామాన్యుల గగ్గోలు



**హైదరాబాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** గ్రేటర్‌లో బర్డ్ ఫ్లూ భయం బాగా పెరిగిపోయింది. మొన్నటి వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతున్నాయి అని ఆందోళన చెందితే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు మృత్యువాత పడటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది. దీంతో చికెన్ తినాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఇక ఆదివారం వస్తే కోడిని కొక్కరకో అనిపించే జనాలు చికెన్ షాపుల వైపే చూడడం మానేశారు. చికెన్ ను పక్కకు నెట్టి మటన్, ఫిష్ పై పడ్డారు. చికెన్ ధర తగ్గించి అమ్ముతున్నప్పటికీ కొనేవాళ్ళు లేక చికెన్ షాపులు వెలవెలబోతున్నాయి. ఇక ఇదే సమయంలో మటన్, ఫిష్ వంటి వాటికి భారీగా డిమాండ్ పెరుగుతుంది. దీంతో మటన్, ఫిష్ ధరలు కొండెక్కి కూర్చున్నాయి.

కిలో మటన్ రూ.1000 మార్క్ దాటింది. ఇక ఫిష్ ధరలు కూడా 200 రూపాయలకు పైనే పలుకుతుంది. బర్డ్ ఫ్లూ భయాల నేపథ్యంలో మటన్ ,చేపల మార్కెట్ల వద్ద రద్దీ నెలకొంది. జనాలు ఇళ్లల్లో వండుకోవడానికి మాత్రమే కాదు బిర్యాని పాయింట్లలోనూ ,హోటళ్లలోనూ చికెన్ అంటే తినే నాథుడే లేకుండా పోయాడు. దీంతో హోటల్స్ బిజినెస్ 40 శాతం పడిపోయింది. గత వారం రోజులు వరకు 100 రూపాయలు కిలో ధర పలికిన చేపలు ప్రస్తుతం రెండు వందల నుంచి 350 రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. ఇక 700 నుంచి 800 వరకు ధర ఉండే మటన్ వెయ్యి రూపాయలు వరకు అమ్ముడు అవుతుంది. బర్డ్ ఫ్లూ భయం బాయిలర్ కోళ్లకేనని జనం భావిస్తున్న క్రమంలో కొందరు నాటు కోళ్లను తినటానికి ఇష్టపడుతున్నారు.

**ముషీరాబాద్ మార్కెట్‌లో కిటకిట..**

బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల అమ్మకాలకు గిరాకీ పెరిగింది. ముషీరాబాద్ చేపల మార్కెట్ ఆదివారం కొనుగోలుదారులతో కిటకిటలాడింది. నగర నలుమూలల నుంచి జనం చేపలు కొనుగోలు చేయడానికి రావడంతో చేపల మార్కెట్ రద్దీగా మారింది. మాములు రోజుల్లో 40 టన్నుల వరకు అమ్మకాలు సాగించే వ్యాపారులు ఆదివారం ఒక్క రోజు దాదాపు 60 టన్నుల చేపల విక్రయాలు జరిపినట్లు చెప్తున్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల కొనుగోలుకు గిరాకి పెరగడంతో వ్యాపారులు రేట్లు పెంచారు. మామూలు రోజుల్లో రవ్వు కిలో రూ. 140 ఉండగా ప్రస్తుతం రూ. 160 నుండి రూ. 180కి పెంచారు. అదేవిధంగా బొచ్చ కిలో రూ. 120 ఉండగా నేడు రూ. 140, కొర్రమీను మామూలు రోజుల్లో రూ. 450 ఉండగా ఆదివారం రూ. 550, రొయ్యలు రూ. 300 ఉండగా ఇవాళ రూ. 350 పలికినట్లు చేపల వ్యాపారులు చెప్తున్నారు.

బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చేపల కొనుగోలుకు జనం ఆసక్తి చూపడంతో వ్యాపారులు ధరలు పెంచారు. చేపలు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున జనం రావడంతో మార్కెట్ పరిసరాలు రద్దీగా మారాయి. ముషీరాబాద్, సాగర్‌లాల్ ఆసుపత్రి, రాంనగర్, పార్శిగుట్ట మార్గాల వైపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**ఆమాంసం మంచిదేనా...**

నగరంలో మాంసప్రియులు ఆదివారం రోజున ఎక్కువగా కొనుగోలు చేయడానికి ఇష్టపడతారు. ఆరోజు నగరంలోని అన్ని మాంసం దుకాణాల్లో భాగా గిరాఖీ ఎక్కువగాఉంటుంది. వీటికి తోడూ రోడ్లకు ఇరువైపుల కేవలం ఆదివారం మాత్రమే అమ్మకాలు జరిపే మాంసం వ్యాపారులు ఎంతో మంది. అయితే ఈరోడ్లప్రక్కన అమ్మకాలు జరిపే వారు ఎక్కడి నుండి తెస్తున్నారో, ఏమాంసం తెస్తున్నారో అర్థం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. దీనిపై తరుచు పిర్యాదులు వస్తున్నప్పటికీ, అధికారులు పట్టించుకోవడవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే కొంతమంది మాంసం విక్రేతలు బాట్లను లైట్ మిషన్‌తో కట్‌చేసి మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పలు మాంసం దుకాణాల్లో అనారోగ్యంతో చనిపోయిన మేకల మాంసాన్ని విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈవిషయంపై జీహెచ్‌ఎంసీ వైద్య,ఆరోగ్య విభాగం అధికారులలకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చనిపోయిన కభేళాలను వధించి వాటి మాంసాన్ని కూడా మాంసం దుకాణాలకు తరలిస్తున్నారని అంటున్నారు. అధికారులు డబ్బులు ఇస్తే వాటిని పరిక్షించడకుండానే వాటికి స్టాంపులు వేసి మాంసాన్ని బయటికి పంపుతున్నారు. ఇప్పటికైనా మాంసం విక్రయంలో మోసాలకు పాల్పడతూ ప్రజల ఆరోగ్యంతో చలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ వార్త



## నెక్లెస్‌రోడ్‌లో ఉత్సాహంగా " శారీ రన్ "

### -చీరకట్టుతో పాల్గొన్న 3 వేల మంది మహిళలు





**హైదరాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద ఆదివారం ఉదయం శారీ రన్ ఉత్సాంగా జరిగింది. ఈ రన్‌లో 3 వేల మందికి పైగా అతివలు చీరకట్టుకుని పాల్గొన్నారు.ఈ శారీ రన్‌ను టాటా సంస్థకు చెందిన తనైరా, బెంగళూరుకు చెందిన ఫిట్‌నెస్ కంపెనీ జేజే యాక్టివ్ కలిసి నిర్వహించాయి. హైదరాబాద్ ఎడిషన్‌కు సంబంధించి తనైరా శారీ రన్‌ను తనైరా సీఈవో అంబుజ్ నారాయ ణ, జేజే యాక్టివ్ కోచ్ ప్రమోద్ కలిసి ప్రారంభించారు. ఇక మహిళలంతా చేనేత చీరలు ధరించి రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నేటి తరానికి చీర యొక్క ప్రాధాన్యతను తెలియజేసేందుకే ఇలాంటి రన్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై నగరాల్లో శారీ రన్‌ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భం గా నిర్వాహకులు మాట్లాడుతూ.. మహిళలకు చీర ప్రాధాన్యం గురించి తెలియజేస్తూనే, వారికి ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గతేడాది కంటే ఈ సంవత్సరం శారీ రన్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఇది తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని శారీ రన్‌లో పాల్గొన్న మహిళలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పురాతనమైన కాశీబుగ్గ శివాలయంలో శివరాత్రి మహోత్సవాలు

**చార్మినార్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్ మూసీ నది ఒడ్డున ఉన్న శ్రీ కాశీ బుగ్గ శివాలయానికి గొప్ప చరిత్ర ఉంది.పురాతనమైన ఈ శివాలయంలో ఈ నెల 26వ తేదీన శ్రీ శివరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు.రాజా రాఘవ్ రాంజీ కిషన్‌బాగ్ మూసీ నది తీరంలో 1822లో శివాలయాన్ని నిర్మించారు.203 మూడు సంవత్సరాలు చరిత్ర కలిగిన కాశీ బుగ్గ శివాలయంలో కిషన్‌బాగ్, అత్తాపూర్, బహదూర్‌పుర,జియాగూడ,నందిముస్లాయిగూడ, పాతబస్తీతో పాటు జంట నగరాలలోని పలు ప్రాంతాలకు భక్తులు పూజలు నిర్వహించటానికి రానున్నారు.మందిరంలో శివలింగం భూగర్భంలో ఉంది.నిత్యం గంగ నీరు శివాలయంలోని శివలింగానికి అభిషేకం చేస్తూ మూసీనదిలో కలుస్తుంది. కాగా జలం ఎక్కడ నుంచి వస్తున్న విషయం అంతు పట్టని రహస్యం.శివరాత్రి సందర్భంగా కాశీబుగ్గ శివాలయాన్ని అందంగా తీర్చిదిద్దారు. శివరాత్రి మహోత్సవాలకు శివాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని స్థానిక సేవా సమితి ప్రతినిధులు విజయ్,ఎ.అనిల్,లడ్డూ సింగ్,అర్జున్ ధాకరేలు తెలిపారు.శివరాత్రి రోజున శివాలయంలో అభిషేకాలు.ప్రత్యేక పూజలు,శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు జరుగుతాయని వారు వెల్లడించారు.



కాశీబుగ్గ దేవాలయంలోని శివలింగం



కాశీబుగ్గ శివాలయంపై శైవం,వైష్ణవం శిఖరాలు

## మోదీ పాలనలో మైనార్టీలకు తీరని అన్యాయం : మధుయాష్కి గౌడ్




కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుయాష్కి గౌడ్.

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మోదీ పాలనలో మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందని నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్ కి గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వక్ బోర్డు ను రద్దుచేసి మైనార్టీలకు చెందిన భూములను లాక్కోవడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. తెలంగాణ మైనార్టీ రైట్స్ మరియు సేవ్ వక్ పేరుతో ఆదివారం గుడిమల్కాపూర్ లోని రూప్ గార్డెన్ లో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మలక్ పేట్ నియోజకవర్గ ఇన్ చార్జ షేక్ అక్బర్, కార్వాన్ నియోజకవర్గ ఇన్ ఛార్జ ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ అజ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదియాష్కి గౌడ్, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ అజీజ్ పాషా లు హాజరై మాట్లాడారు.. మైనార్టీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల అవకాశాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వారి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వక్ బోర్డు రద్దుకు బిల్లును ప్రవేశపెడుతుందని, దానిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని గుర్తు చేశారు. మైనార్టీలంతా ఏకతాటిపై ఉంటూ వక్ బోర్డు రద్దు బిల్లును వ్యతిరేకించాలని కోరారు. షేక్ అక్బర్, ఉస్మాన్ బీన్ లు మాట్లాడుతూ... మైనార్టీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయంగా ఎదగకపోవడంతోనే వారికి రావాల్సిన నిధులు, హక్కులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో కూడా మైనార్టీలు నేటికీ వెనకబాటుకు గురవుతున్నారని, అన్ని రంగాలలో రాణించాలంటే ఉన్నత చదువులు ఒకటే మార్గమన్నారు. గ్రామీణ, మండల, జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధుల సభలో మైనార్టీలకు అవకాశం లేకుండా పోతుందన్నారు. ముస్లింలు అంటే ఒక అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీ మాత్రమే కాదన్నారు. వీరితో మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఓవైసీ రాజకీయ స్వప్రయోజనాల కోసం మైనార్టీలను అందరిని వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల పేటెంట్ గా బండి సంజయ్, రాజాసింగ్ లు, ముస్లింల పేటెంట్ గా ఓవైసీ లు నిత్యం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇటు హిందువులను అటు మైనార్టీలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 13న సేవ్ వక్ఫ్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అతిపెద్ద ర్యాలీని నిర్వహిస్తున్నట్లు, ఈ ర్యాలీలో మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగరంలో క్రికెట్ ఫీవర్..

### -ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌కు టీవీల ముందే జనం

### -హోటళ్లు, రెస్టారెంట్లలో ప్రత్యేక స్క్రీన్‌ల ఏర్పాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** పాక్ ఇండియా క్రికెట్ మ్యాచ్ అంటే ఎక్కడ లేని సందడి. పైగా ఆదివారం సెలవు రోజు కూడా కావడంతో క్రికెట్ ఫీవర్ రెండింతలైంది.మ్యాచ్ జరిగినంత సేపు ఇంట్లోని పెద్దలు, యువత, చిన్నారులు అందరూ టీవీలకు అతుక్కుపోయారు. మధ్యాహ్నం 2 గంటలకే పనులన్నీ పూర్తి చేసుకుని టీవీల ముందు కూర్చుండిపోయారు. పాకిస్తాన్ వికెట్ పడినప్పుడు వికెట్ పడినప్పుడు, ఇండియా ఆటగాళ్లు బ్యాటింగ్ చేసేటప్పుడు జయహో ఇండియా అంటూ కేరింతలు పెట్టారు. అలాగే క్రికెట్ అభిమానులకోసం నగరంలోని రెస్టారెంట్, హోటల్స్, పబ్స్, క్లబ్స్, ఓపెన్ థియేటర్స్, ఇతర ప్రదేశాల్లో స్క్రీన్స్ ఏర్పాటు చేయడంతోపాటు స్పెషల్ మెనూలు ప్రకటించారు. కొందరు స్నేహితులతో అక్కడ వీక్షిస్తే..మరికొందరు కుటుంబసభ్యులతో వెళ్ళి మ్యాచ్ జరిగినంత సేపు ఎంజాయ్ చేశారు.

## శిశుమందిరాలు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాయి

### - రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




బండ్లగూడ కార్పోరేషన్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ 41.వ,వార్షికోత్సవాలలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దృశ్యం

**నార్సింగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** శిశుమందిరాలు విలువలతో కూడిన విద్యను అందిస్తూ, సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ కార్పోరేషన్‌లో ఉన్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ 41.వ,వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఇతర పాఠశాలలు కేవలం విద్యను మాత్రమే బోధిస్తున్నాయని, శిశు మందిరాల్లో మాత్రం నాణ్యమైన విద్యతో పాటుభారతీయత, దేశభక్తి, గురుభక్తి, గౌరవభావం, క్రమశిక్షణ వంటి సద్గుణాలను కూడా భావి పౌరుల ఒంటబట్టిస్తున్నాయన్నారు. మనదైన సంస్కృతి, సాంప్రదాయాలను పాటించే, అసలు సిసలైన ఈ భూమి పుత్రులను తయారు చేస్తున్నాయని తెలిపారు. భగవద్గీతను చదివిన వారు ఏ రంగంలోనైనా అవలీలగా రాణిస్తారని, ఆయా రంగాలలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధిస్తారని వివరించారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడంలో భగవద్గీతను మించిన గ్రంథం మరొకటి లేదన్నారు. ప్రస్తుత భారతీయ సమాజం పెద్ద సంఖ్యలో యువతను నడిపించే పటిష్టమైన నాయకత్వంను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు శిశుమందిర్ ప్రతినిధులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హంగామా చేస్తున్న వారిపై పోలీసులు కొరఢా

**పంజగుట్ట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):** రోడ్లపై నానా హంగామా చేస్తున్న వారిపై పోలీసులు కొరఢా ఝుళించారు.రాత్రి వేళ జూబ్లీహిల్స్ పోలీసులు వారి తాట తీశారు శనివారం అర్థరాత్రి వేళ నిర్వహించిన ఈ తనికీల్లో పెద్ద ఎత్తున వాహనాల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాల్ని సీజ్ చేసినా.. కేసులు నమోదు చేసినా.. పెద్దగా పట్టించుకోని ఒక బ్యాచ్ తరచూ హైదరాబాద్ రోడ్ల మీద ఆగమాగం చేయటం తెలిసిందే. ఖరీదైన టూవీలర్ల సైలెన్సర్ పీకేసి.. రోడ్ల మీద ఇష్టారాజ్యంగా నడుపుతూ.. పెద్ద శబ్ధంతో రోడ్ల మీద వెళ్లే ఇతరులకు తీవ్ర అసౌకర్యంతో పాటు.. భయభ్రాంతులకు గురి చేసే కుర్రాళ్ల గురించి తెలిసిందే. పలుమార్లు నిర్వహించిన తనిఖీల్లో వీరికి పెద్ద ఎత్తున ఫైన్ విధించినా వారి తీరులో మార్పు వచ్చింది లేదు. ఇదిలా ఉండగా తాజాగా మరోసారి జూబ్లీహిల్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం అర్థరాత్రి వేళ నిర్వహించిన ఈ తనికీల్లో పెద్ద ఎత్తున వాహనాల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. సైలెన్సర్లను తీసేయటం.. పెద్ద ఎత్తున శబ్దాలకు పాల్పడుతూ.. శబ్ద కాలుష్యంతో ఇష్టారాజ్యంగా వ్యవహరించే పలు వాహనాల్ని పోలీసులు సీజ్ చేశారు. జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వద్ద చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ లో పెద్ద ఎత్తున వాహనాల్ని గుర్తించి సీజ్ చేశారు. ఈ వాహనాల నెంబర్ ప్లేట్లను కవర్ చేయటం.. కనిపించకుండా చేయటం లాంటి చేష్టలకు పాల్పడుతున్న వైనాన్ని పోలీసులు గుర్తించారు. మొత్తం 30 వాహనాల్ని పోలీసులు సీజ్ చేశారు. అప్పుడప్పుడు కాకుండా తరచూ ఈ తరహా డ్రైవ్ లను నిర్వహించాలని.. మహానగరంలో ఏదో ఒక ప్రాంతంలో కాకుండా.. మరిన్ని చోట్ల నిర్వహిస్తే ఈ తరహా అతి బ్యాచ్ చేష్టలకు చెక్ పెట్టే వీలుందన్న మాట వినిపిస్తోంది.

## నలభై నిమిషాల్లో "ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీ"

### -రావిర్యాల మీదుగా గ్రీన్ కారిడార్ మెట్రో రైల్ నిర్మాణం

### -డిపిఆర్‌ల తయారీకై సర్వే చేస్తున్న అధికారులు

### -క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న సిఎం రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. అది కూడా కాలుష్యరహిత గ్రీన్ సిటీగా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్ లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక చేస్తుంది. సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలు వాస్తవరూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేలఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఈమేరకు ఆదివారం యిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకై జరుగుతున్న సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తర్వాత రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకొని పర్యటించారు.

**శంషాబాద్‌నుంచి ఫ్యూచర్ సిటీకి 40కిలోమీటర్లు..**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, అది ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్‌పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని తెలిపారు. సిఎం సూచనలకు అనుగుణంగా బహదూర్ గుడా లో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గుడా, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు.

రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్‌ఎండీఏ వారు 100 మీటర్లు ( 328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించబడిందని, ఈ కేటాయించబడిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ (ఎట్ గ్రేడ్) (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాలమైన రోడ్ మధ్య లో అదే లెవెల్‌లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారికి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. తన గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్‌లో నిర్మించబోయే మెట్రో కి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను డాక్టర్ వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఈ రోజు ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని అయన చెప్పారు. వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తున్న మౌలిక వసతుల ప్రాజెక్టులతో హైద్రాబాద్ కు మరింత ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెట్రో ఎండీ అన్నారు. ఏవిధంగా అయితే ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేసామో, అదే విధంగా ఈ ప్రణాళికలను కూడా సిఎం దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్‌ఎండీఏ, టీజీఐఐసి, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని ఆయన అన్నారు. నార్త్ సిటీ లోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

## స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

-హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** లైన్స్ క్లబ్ హైదరాబాద్ శతాబ్ది నిత్యం నిరంతరం సమాజ సేవలో ప్రత్యేకించి ప్రభుత్వ పాఠశాలల్లో వారు చేస్తున్నటువంటి అనేక మైనటువంటి కార్యక్రమాలకు అవార్డులను దక్కించుకుంది. ఆదివారం జరిగిన లయన్స్‌క్లబ్ ప్రాంతీయ సమీక్షా సమావేశంలో రీజియన్ చైర్మన్ తిరుపతి రెడ్డి హైకోర్టు జడ్జి చేతుల మీదుగా ,ఉత్తమ క్లబ్బు, ఉత్తమ అధ్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి ,బెస్ట్ పెర్మనెంట్ ప్రాజెక్ట్, బెస్ట్ హంగర్ రిలీఫ్, బెస్ట్ హెల్త్ క్యాంప్ ,బెస్ట్ నీడ్ బేస్డ్ ప్రోగ్రాం, ఒకే రోజు లక్ష మందికి భోజనం పెట్టినందుకు గాను బెస్ట్ హంగర్ రిలీఫ్ ప్రోగ్రాం, మొక్కలు నాటే నాటే కార్యక్రమంలో మొదటిగా, బెస్ట్ నీడ్ బేస్డ్ ప్రోగ్రామ్స్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో అవార్డుల తోటి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది ఇటు జిల్లాలోని మరియు రీజియన్‌లలో అత్యుత్తమైనటువంటి క్లబ్ గా ,లయన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీనివాస్ గారి సహకారంతో దుర్గాప్రసాద్ అండదండలతో క్లబ్బు సభ్యుల సహకారంతో, ఉత్తమ క్లబ్బుగా నిలిచింది అనటంలో అతిశయోక్తి లేదు.

### జాతీయ స్థాయి అవార్డు దక్కించుకున్న సంతోష్‌కుమార్

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఇటీవల ముంబాయి నగరంలో జరిగిన ఎర్లీ చైల్డ్ హుడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెంట్రిలాక్విజంలో విశేషమైన సేవలు అందించిన వెంట్రిలాక్విజం ఆర్టిస్ట్, టెడ్‌ఎక్స్ స్పీకర్, వాయిస్ కోచ్ సంతోష్‌కుమార్‌కు జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఈ మేరకు ఆదివారం ఎన్‌ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను గత 23 సంవత్సరాలుగా ఆర్టిస్ట్‌గా దేశ, విదేశాల్లో 1000కుపైగా ప్రదర్శనలు ఇచ్చినందుకు గాను అసోసియేషన్ ఈ జాతీయ స్థాయి అవార్డును ప్రదానం చేసిందని తెలిపారు. బొమ్మలతోటి ప్రదర్శన, టివి, సెల్‌ఫోన్, నోట్లో వేటు పెట్టుకోవడం, పర్యావరణ పరిరక్షణ, జింక్ ఫుడ్‌పై స్కూల్స్‌లో పిల్లలకు, విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. తాను పద్మశ్రీ, డా.నేరేళ్ల వేణుమాధవ్ మార్గదర్శకత్వంలో తెలుగు విశ్వవిద్యాలయంలో మిమిక్రిలో డిప్లొమా పూర్తి చేశానని, ప్రముఖ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ జివిఎన్ రాజు తనకు మార్గదర్శకులన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**చార్మినార్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురంలోని శివాలయంలో ఆదివారం అత్యంత వైభవంగా శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి శ్రీ శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో శివ రాత్రి మహోత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.సీనియర్ బిజెపి ముఖ్య నాయకులు ఎల్‌వి రెడ్డి,మహిపాల్ భూపతి రెడ్డి,తలారి చిన్న,బుగ్గయ్య గురుస్వామి, రమేష్,అవినాష్,శంకర్ రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డితో పాటు మందిరం కమిటి ప్రతినిధులు,స్థానికులు పాల్గొన్నారు.

## దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఇంద్రజాలికులు పి.సి.సర్కార్



ఇంద్రజాలికులు పి.సి.సర్కార్ చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

తన అద్భుత ప్రదర్శనల ద్వారా భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత ఇంద్రజాలికులు పి.సి.సర్కార్ అని తెలుగు రాష్ట్రాల ఇంద్రజాల ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సీనియర్ పి.సి.సర్కార్ జయంతి సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ఇంద్రజాలికులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి హైదరాబాద్ మెజీషియన్స్ గ్రూప్ బాధ్యుడు రామడుగు వసంత్ అధ్యక్షత వహించగా, కార్యదర్శి ఆంజనేయులు, తెలుగు మెజీషియన్స్ గ్రూప్ నేతలు అలీ, ప్రదీప్ రంగరేజ్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం కార్యదర్శి కె.వీరయ్య తదితరులు పాల్గొన్నారు. పి.సి.సర్కార్ బాటలో సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని, ఆయన్ను ఆదర్శంగా తీసుకొని తెలుగు రాష్ట్రాల్లో ఇంద్రజాల రంగాన్ని మరింతగా విస్తృత పరచాలని సమావేశం తీర్మానించింది. ఇంద్రజాలంలో అనేక మెళుకువలు గురించి సీనియర్ ఇంద్రజాలకులు సలహాలు సూచనలు తెలియచేశారు

### న్యూరామారావునగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



న్యూ రామారావునగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సంక్షేమ సంఘాలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తగిన తోడ్పాటు అందించినప్పుడే అభివృద్ధి మరింత సాధ్యపడుతుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. ఆదివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూరామారావునగర్ బస్తీలో సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కందాడి రామిరెడ్డి కార్యదర్శిగా జయసింహారెడ్డి, చైర్మన్‌గా సుందర్ శేషారావు, చీఫ్ అడ్వైజర్‌గా అమరేందర్ కన్వీనర్ సాయిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగారెడ్డి, సెక్రెటరీగా అర్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో న్యూరామారావునగర్ బస్తీలో రూ.65 లక్షల వ్యయంతో సీసీరోడ్లు పూర్తయ్యాయని అదేవిధంగా భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు తదితర పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయలయ్య, జ్ఞానేశ్వర్, ఇస్మాయిల్, పద్మ,స్వరూప పాల్గొన్నారు.

## కళాతపస్వి విశ్వనాథ్ జీవితం ఆదర్శనీయం : ఉప్పల శ్రీనివాస్ గుప్త



పురస్కారాలను ప్రదానం చేస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కళా తపస్వి విశ్వనాథ్ జీవితం ఆదర్శనీయమని పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ రఘు ఆరికపూడి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాతపస్వి పద్మశ్రీ డాక్టర్ కె.విశ్వనాథ్ 95వ జయంతి సందర్భంగా కృష్ణ ఆధ్వర్యంలో 'శుభ సంకల్పం మనసున మనసైన దంపతులకు 'అనురాగ దంపతుల పురస్కారాలు' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథిగా శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకూరి ఇనాక్‌తో కలిసి పురస్కారాలను అందించి ప్రసంగించారు. దర్శకుడిగా ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా పురస్కారాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. పురస్కార గ్రహీతలు డాక్టర్ గీతా నాగశ్రీ నిరుకొండ సీనియర్ అంకాలజిస్ట్ కేర్ హాస్పిటల్, డాక్టర్ ప్రొఫెసర్ హెచ్‌ఓడి నిమ్స్ శ్రీమతి మన్యం వసంత వెంకట్రామిరెడ్డి డిజిఎం బీడీఎల్, శ్రీమతి మంజుల వేమూరి అనంత రామకృష్ణ శర్మ సంగీత సాహిత్యపరులు ,శ్రీమతి బింగి జ్యోతి గౌడ్ నరేంద్ర గౌడ్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కోఆర్డినేటర్ కళాభారతి పురస్కారం దస్తగిరి హసీనా జాన్ గారు ప్రముఖ రంగస్థలం నటి సంఘ సేవకలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, నగర ఎస్పీ ఎండిఓ చక్రపాణి, డాక్టర్ అరికెపూడి రఘు, శివ నరసింహ స్వామి, ప్రతాప వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు ఆపదల్లో చేదోడు వాదోడుగా నిలవాలి

### -మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెలిదె రమేశ్‌గుప్తా



చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెలిదె రమేశ్‌గుప్తా తదితరులు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**

ఇతర కులాలకు ధీటుగా సమస్యల పరిష్కారంలో సంఘటిత మయితేనే ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో విజయం సాధించడం ఖాయమని మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెలిదె రమేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జూలూరు విజయ్‌గుప్తా ఆయన కార్యవర్గంతో హెచ్‌ఎంటి పోచమ్మ దేవాలయ ఆవరణలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తనకు అర్ధరాత్రిఫోన్ సమాచారం ఇచ్చినా ఆర్యవైశ్యుల సమస్యలపై స్పందించి వెంటనే మద్దతుగా నిలుస్తానని హామీఇచ్చారు. ఆర్యవైశ్యుల కులదేవత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ మాత ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు జూలూరు విజయ్‌గుప్తా నాయకత్వంలో ప్రణాళికల రూపకల్పన, ఆచరణకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నతీరు ఎంతగానో ఆనందం కలిగించిందన్నారు. శ్రీవాసవి అమ్మవారి దేవాలయ నిర్మాణానికి సమిష్టిగా భాగస్వాములు కావాలని సూచించారు. చింతల్ కుత్బుల్లాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులు జూలూరి విజయ్‌గుప్తా మాట్లాడుతూ యావత్ చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్యసంఘ తాజా, మాజీ ప్రతినిధులు తన ఎన్నికకు రాజకీయాలకు అతీతంగా నిలిచారని వారికి పేరుపేరునా కృతజ్ఞతలని తెలిపారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తినా తమసంఘం ముందుంటుందని ధీటుగా నిలుస్తుందని హామీఇచ్చారు. చింతల్ ఆవరణలో ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ మాత ఆలయ నిర్మాణానికి ప్రతిఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా చింతల్ కుత్బుల్లాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులను , మహిళా విభాగ్, యువత విభాగాల ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. సమావేశంలో ప్రభాకర్‌గుప్తా, వాస శ్రీనివాస్‌గుప్తా, డాక్టర్. విశ్వనాథం బాలాజీగుప్తా,అగర్‌బత్తీల మూర్తిగుప్తా, గాయత్రి శివకుమార్‌గుప్తా, జూలూరి వీరేందర్‌గుప్తా, నాంపల్లి విజయ్‌గుప్తా, చేపూరి జగదీశ్వర్‌గుప్తా,చింతల్ కుత్బుల్లాపూర్ సంఘ ప్రధానకార్యదర్శి ప్రభురాజ్‌గుప్తా, నాగరాజ్‌గుప్తా, పోలా రమేశ్‌గుప్తా, బచ్చు నవీన్‌గుప్తా, దేవరకొండ శ్రీనివాస్, నల్లనాగుల సంతోశ్‌కుమార్, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు కూడా చదవాలి : వేదకుమార్



-ప్రసంగిస్తున్న వేదకుమాం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పాఠ్యపుస్తకాలతో పాటు పాఠ్యేతర పుస్తకాలు కూడా చదవాలని బాల చెలిమి పత్రిక ఎడిటర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్ వ్యవస్థాపకులు మణికంఠ వేద కుమార్ అన్నారు. ఆదివారం పేద పిల్లల కోసం చదివే ఆయుధంగా పిల్లల గ్రంథాలయాన్ని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ సభ జరిగింది. గ్రంథాలయాన్ని ప్రారంభించిన అనంతరం వేదకుమార్ మాట్లాడుతూ చిన్న వయసు నుండే పిల్లలకు పఠనాసక్తి పెంపొందించే లక్ష్యంగా ఈరోజు పిల్లల లైబ్రరీని ప్రారంభించే అవకాశం నాకు లభించడం ఒక గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు. పుస్తకం అంటేనే మస్తకం పుస్తకాలకు హాయ్... చెప్పి సెల్ ఫోన్ కు బాయ్... చెప్పాలని అన్నారు. నేటి విద్యా విధానాలు పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా నిరోధిస్తున్నాయని, తల్లిదండ్రులారా గమనించండి మంచి పుస్తకాలను పిల్లల చేత చదివించే బాధ్యత పిల్లలకు నేర్పించాలని, అంతేకాదు పిల్లల జ్ఞాన సమాజాన్ని మనం స్థాపించాలన్నారు. అందుకోసం పిల్లలు అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని, అందుకోసం చదివిన ప్రతి పుస్తకం పైన సమీక్షలు నిర్వహించి కథల మీద రచనల మీద వర్క్ షాపులు నిర్వహించి మీ పిల్లల పరిజ్ఞానాన్ని విజ్ఞానాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు. పుస్తకం అంటే ప్రశ్నించే తత్వం విమర్శనాత్మక ఆలోచన ఉన్నతులుగా తీర్చిదిద్దే విజ్ఞాన భాండాగారం పిల్లల లైబ్రరీ అని అన్నారు. పిల్లల కోసం ఒక బస్సు ఇస్తానని హామీ ఇవ్వడంతో పిల్లలంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి భూపతి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షురాలు కే సుజావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల డాక్టర్ టి.నళిని, సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్, తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎన్ సోమయ్య, నవీన్,బ్రాహ్మణి జీవిత భీమా లిది రాజేంద్ర ప్రసాద్ గారు డాక్టర్ శ్రీ లలితా రాము తదితరులు పాల్గొన్నారు

### వర్గీకరణపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు





సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాలలకు అన్యాయం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని మాల మహానాడు జాతీయ కమిటీ డిమాండ్ చేసింది. ఎస్సీలోని 58 కులాలకు అన్యాయం చేసి మాదిగలకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు పెట్టెందుకు ప్రయత్నిస్తుననదని మాల మహానాడు నాయకులు ఆరోపించారు. ఆదివారం మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, గౌరవ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్, రాష్ట్ర అధ్యక్షుడు జె.ఎన్.రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక నిబంధలకు పాల్పడుతున్నదని, వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. ఈ ఓటు బ్యాంక్ రాజకీయాలను అడ్డుకోవాలని, జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మాక్వాన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే నగరంలో ఉన్న రిజినల్ డైరెక్టర్‌కు కూడా వినతి పత్రాన్ని అందజేశామన్నారు. 338 ఆర్టికల్, క్లాజ్ 9 దిక్కరించి వర్గీకరణ చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ వర్గీకరణ చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఎస్సీల రిజర్వేషన్‌ల శాతాన్ని 15 నుంచి 20కి పెంచాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, సబ్‌ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

### రికార్డులకెక్కిన ఆనంద లక్ష్మి పన్నెండు గంటల గానం



ఆనందలక్ష్మికి పురస్కారాన్ని అందించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

గాయని వొక్కరే సహా గాయకులు పదుల సంఖ్యలో. పన్నెండు గంటల పాటు నిర్విరామ గానం తో ప్రేక్షకులచే ప్రశంసపొందారు. ఈ అపురూప విన్యాసం కు ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన మందిరం వేదిక అయింది. ధీ భారతీ మణి ఫౌండేషన్, ఆనంద్ లహరి కల్చరల్ ఈవెంట్స్ ఆరంభం సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో వర్ధమాన గాయని ఆనంద లక్ష్మి ఉదయం 8.05 నిమిషాలకు తన గానం ఆరంభించి రాత్రి 8.30 వరకూ నిరాటకంగా కేవలం పదిహేను నిమిషాలు వ్యవధి ఇస్తూ పన్నెండు గంటల పాటు సినిమా పాటలతో పాటు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు.ప్రారంభంలో వున్న స్వరం వలే చివరి వరకు గళం లో మృదుత్వం మాధుర్యం తగ్గకుండా పాడి రికార్డ్ కెక్కారు చిత్ర బాల సుబ్రహ్మణ్యం లు కోటి, ఇళయ రాజా సంగీత దర్శకత్వం లో ఆలపించిన 120 పాటలు ఆనంద లక్ష్మి ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో గాయని ఆనంద లక్ష్మి కి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు చేసినట్లు ప్రతినిధి ప్రకటించి యోగ్యత ఎత్రం అందజేశారు కార్యక్రమం ను గాయకుడు దేవేందర్ గౌడ్ పర్యవేక్షణ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ గాన సభ ఆనంద పండుగ జరిగింది అన్నారు ఆనంద లక్ష్మి గళం లో చిత్ర సుశీల జానకి లే కాదు లతా మంగేస్కర్ స్వరం కూడా పలుకుతుంది అని అభినందించారు.వేదిక పై బి జె పి నాయకుడు వంశీ కృష్ణ ప్రముఖ గాయకుడు త్రినాథ రావు, సామాజిక కార్యకర్త వెంకట రావు తమ అభినందన తెలిపారు

### లాస్యనందితకు ఘన నివాళి



లాస్యనందితకు నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ దివంగత మాజీ ఎమ్మెల్యే లాస్యనందిత మొదటి వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎఎల్ ఆనంద్ ఆధ్వర్యంలో పికెట్ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలోనల్లరాజు,సతీష్‌కుమార్,శత్రు,కిరణ్ కుమార్,శ్రీనివాస్,రాకేష్, రాజు,సంతోష్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం : రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు, ప్రముఖ ప్రజా ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ డెలివరీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విశ్రాంత ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లిగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఐదవ మహాసభలు యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన టి చిరంజీవులు మాట్లాడుతూ కార్మికుల చట్టాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్లు బలహీనవర్గాల నుంచి వచ్చిన వారు అయినందువల్లే ప్రభుత్వం కార్మికుల చట్టాలు అమలు చేయడంలో చొరవ చూపడం లేదని ధ్వజమెత్తారు. అగ్రకులాలకు ఉపయోగపడే ఏ చట్టాలైన ఆగమేఘాల మీద అమలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ ప్రజా ఉద్యమ నేత డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కార్మికుల హక్కుల కోసం అడుక్కోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కార్మికుల పాత్ర కీలకమైందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు, యూనియన్ సలహాదారులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, ఉద్యమకారుడు మంగిళిపల్లి శంకర్, బహుజన ప్రజాశక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి యునుస్, కోశాధికారి రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్, అజయ్ రెడ్డి, నర్సింగ్, రాజేష్, రాకేష్, రాజశేఖర్, రంజిత్, సుధాకర్, సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు అనిల్, బాలస్వామి పాల్గొన్నారు.

### ఘనంగా ఆంధ్రబాలానంద సంఘం 85వార్షికోత్సవ వేడుకలు

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** బాలానందం ట్రస్ట్, ఆంధ్రబాలానంద సంఘం 85వార్షికోత్సవ వేడుకలు అధ్యక్షురాలు జె.వి.కామేశ్వరి, కార్యదర్శి డాక్టర్ జి.స్వర్ణబాల, ఉపాధ్యక్షుడు కలగా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా బాలనాటి లక్ష్మీ ప్రసాద్, ప్రముఖ పాత్రికేయులు డాక్టర్ మహ్మద్ రఫీ, ప్రముఖ లలిత సంగీత గాయకుడు, అప్సో వ్యవస్థాపక అధ్యక్షుడు కెవిఎస్ఆర్. మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకుని బాలానందం బాలలచే సాంస్కృతిక ప్రదర్శనలు, బాలలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది.

### లక్ష్య కూచిపూడి అరంగేట్రం నయన మనోహరం



రవీంద్ర భారతిలో లక్ష్య కూచిపూడి రంగ ప్రవేశం

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సంపూర్ణ ప్రత్యక్ష, ఆర్కెస్ట్రాతో లక్ష్య రాచప్రోలు కూచిపూడి రంగ ప్రవేశం నయన మనోహరంగా జరిగింది. రవీంద్రభారతిలో త్రిష్ట కూచిపూడి అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ప్రముఖ నాట్య గురువు డా.అలేఖ్య పుంజాల శిష్యురాలు లక్ష్య రాచప్రోలు కూచిపూడి అరంగేట్రం వైభవంగా జరిగింది. మహాగణపతిని స్మరిస్తూ ప్రదర్శనకు శుభారంభం పలికి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ సృజన అమ్మ ఆనంద గాయనితో ప్రేక్షకులను కట్టిపడేసింది. కాంభోజీ భైరవీ రాగాలలో సిద్ధేంద్రయోగి మాస్టర్ పీస్ భామ కలాపం ప్రవేశదరువులో లక్ష్య చూపించిన అభినయంతో కరతాళ ధ్వనులు మార్మోగాయి. ఢిల్లీ నుంచి విచ్చేసిన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పద్మశ్రీ ప్రతిభ ప్రహ్లాద్ లక్ష్యను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షురాలు డాక్టర్ జె.గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గ్యార్మీ

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పద్మారావునగర్‌లోని బాపూజీనగర్ ముస్లిం యూత్ అసోసియేషన్ వారు జమ్ జమ్ మసీద్ చిల్లా వద్ద జాకిర్, మొహద్ గౌస్, జహంగీర్‌ల ఆధ్వర్యంలోలో నిర్వహించిన గ్యార్మీ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ బన్సీలాల్ పేట్ డివిజన్ అధ్యక్షులు రాజు, నాయకులు బాలకృష్ణ, మహేందర్ గౌడ్, హరి చారి, సాయిరాం చారి, సౌండ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

### కనుల పండువగా మల్లన్నస్వామి కళ్యాణోత్సవం



బోరబండ శ్రీ మల్లన్నస్వామి జాతరలో స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు.

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బోరబండ ఎన్ఆర్ఆర్ పురం సైట్2లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంభ మల్లికార్జునా స్వామి దేవస్థానంలో శ్రీ మల్లన్నస్వామి జాతర సందర్భంగా 17వ కళ్యాణోత్సవం వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 11.15 గంటలకు స్వామివారి కళ్యాణం కనులపండువగా జరిగింది. భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు పెద్దపట్నం, మధ్యాహ్నం 2 గంటలకు అగ్నిగుండాలు, గొలుసు తెంపుట, సాయంత్రం 4 గంటలకు మల్లన్నస్వామి బోనాలు, సాయంత్రం 6 గంటలకు ఎల్లమ్మతల్లి బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులు కట్టెల శ్రీనివాస్ యాదవ్, సలహాదారులు గొంట శ్రీకృష్ణయాదవ్, చైర్మన్ మానుక మహేష్‌యాదవ్, వైస్ చైర్మన్ మెరిగె శివన్న యాదవ్, అధ్యక్షులు సలేంద్రి ఆంజనేయులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తిరాజు వీరేష్ యాదవ్, కోశాధికారి సర్వ శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### నిరసన దీక్షకు మద్దతు తెలిపిన లాలాపేట్ మున్నూరు కాపులు



దీక్ష చేస్తున్న మున్నూరు కాపు కులస్థులకు సంగీభావం తెలుపుతున్న గర్షమోహన్ తదితరులు

**తార్నాక, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మున్నూరు కాపు నిరసన దీక్షకు లాలాపేట్ మున్నూకు కాపులు సంగిభావం తెలిపారు.మున్నూరుకాపు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి లాలాపేట్ నుంచి పలువురు మున్నూరు కాపులు తరలివెళ్లి సంఘీభావం తెలిపారు.మున్నూరుకాపు కులాన్ని కుల గణనలో తక్కువగా చేసినందుకు, కార్పొరేషన్ ఏర్పాటుకు రూ. 2 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని, ప్రభుత్వానికి డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్.డి. ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిబాబా, ఘర్ష మోహన్, పార్వతి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### బర్డ్‌ఫ్లూ అపోహలు తొలగించేందుకే చికెన్ మేళా

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

బర్డ్‌ఫ్లూపై ఎలాంటి అపోహలు నమ్మవద్దని చికెన్ తినడం వల్ల ఎలాంటి అపాయం లేదంటూ బోరబండ పౌల్ట్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బోరబండ పౌల్ట్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో చికెన్ ఫ్రై చేసిన వాటిని ప్రజలకు చికెన్ మేళా నిర్వహించి అందజేశారు. చికెన్ తినడం వల్ల ఎలాంటి అపాయం లేదంటూ జనంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రభుత్వమే ప్రకటిస్తున్న నేపథ్యంలో ఇలాంటి చికెన్ మేళా నిర్వహించటం వల్ల ప్రజలు భయాందోళన వదిలి చికెన్ తినేందుకు ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు.

## లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను లబ్దిదారులకు కార్పోరేటర్‌తో కలిసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నాచారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఉప్పల్ మండల పరిధిలోని నాచారం డివిజన్‌కు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి చెక్కుల పంపిణీ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే నాచారం డివిజన్ కు 18 చెక్కులను నాచారం పంపిణీ చేయడం జరిగింది.

### శ్రీశైలం టన్నల్ సహాయక చర్యలులో ఆర్మీ



రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుతో ఆర్మీ అధికారులు

**అల్వాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ టన్నల్ ప్రమాద సహాయక చర్యలులో ఇండియన్ ఆర్మీ రంగ ప్రవేశం చేసింది. నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట వద్ద జరిగన ఘటనలో టన్నల్ ఆరు నుంచి ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్న విషయం తెలిసిందే. ఎన్డీఆర్ఎఫ్‌తో పాటుగా ఇతర సహాయ బృందాలు కార్మికులను బయటకు తీసుకుని రావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సహాయక చర్యలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో సికింద్రాబాద్ బైసన్ డివిజన్‌కు చెందిన ఇంజనీరింగ్ టాస్క్ ఫోర్స్ ఘటనా స్థలికి చేరుకుంది. భారీ పంపింగ్ మిషన్లుతో పాటుగా ఆర్మ్ హోసెస్,ఎక్స్‌కావేటర్స్, జెసిబి, బుల్‌డోజర్స్ ఇందులో ఉన్నాయి. మెడికల్ టీమ్‌లు ఘటనా స్థలం వద్ద తమ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఆర్మీలు టన్నల్ కాంట్రాక్టర్‌తో సమావేశమై లోపలి పరిస్థితులను అంచనా వేయడం జరిగింది. టన్నల్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకుని రావడానికి సంబంధించి ఆయా విభాగాలు నిమగ్నమై ఉన్నాయి. తెలంగాణా ఆంధ్రా సబ్ ఏరియా కమాండెంట్ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

### జ్యోతి లింగాన్ని దర్శించుకున్న కొంతం దీపిక



మోండా మార్కెట్‌లో జ్యోతి లింగాన్ని దర్శించుకున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 22 నుంచి 26 వరకు మోండా మార్కెట్‌లో శివ జయంతి ఉత్సవ సందర్భంగా బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మోండా మార్కెట్‌లో నిర్వహించనున్న శ్రీశైలం మల్లికార్జున జ్యోతి లింగాన్ని ప్రతి ఒక్కరు దర్శించుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మంజూ పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గొలిదొడ్డి వివేకానంద నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పుర ప్రముఖులు నాగేష్ యాదవ్, యాదయ్య తదితరుల దృశ్యం

## గుడిమల్కాపూర్ డివిజన్‌లో జలమండలి అధికారుల పర్యటన



స్థానిక సమస్యలను జలమండలి అధికారులకు వివరిస్తున్న స్థానిక నేతలు.

**మెహిదీపట్నం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ డివిజన్ లోని పలు బస్తీలలో కలుషిత తాగునీటి జలాలు, డ్రైనేజీ సమస్యలు నిత్యం తలెత్తుతుండడంతో స్థానిక నేతలు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కౌసర్ జలమండలి డిజిఎం శ్రీనివాస్ నాయక్ ను గుడిమల్కాపూర్ డివిజన్ లో నెలకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో జలమండలి డిజిఎం శ్రీనివాస్ నాయక్ తమ సిబ్బందితో కలిసి తాళ్లగడ్డ, ఉప్పరబస్తీ, భగవాన్ దాస్ బాగ్, కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయ పరిసరాలు, ఆర్య సమాజ్ మందిర్ ప్రాంతాలలో పర్యటించి స్థానికులను అక్కడి సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల వెంట స్థానిక నేతలు రాచకొండ శ్రీకాంత్ సాగర్, రాధా కిషన్, పవన్ సింగ్ లోద్, షేక్, యూనూస్ లు ఉన్నారు.

## మౌలిక వసతులు కల్పిస్తున్నాం : కార్పొరేటర్ జితేందర్‌నాథ్



వినతి పత్రం అందుకుంటున్న కార్పొరేటర్

**అల్వాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా కల్పిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధి లోని పంచ్‌షీల్, కౌకూర్ ధరణి ఎన్‌క్లేవ్ ప్రాంతాలకు చెందిన కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కలిసి సమస్యలకు సంబంధించిన వినతి పత్రం అందించారు. రోడ్లు, వీధి దీపాలు, మంచినీరు సరఫరా సమయాన్ని పెంచడం తదితర అంశాలను జితేందర్‌నాథ్‌తో చర్చించారు. సంబంధిత సమస్యలు అన్నింటికి ఇప్పటికే టెండర్ ప్రకియ పూర్తి చేశామని కార్పొరేటర్ తెలిపారు. త్వరలోనే పనుల పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సూర్య, రాజేష్ గార్గ్, నరేష్ మిట్టల్, బస్వరాజు, విజయ్ వర్ధన్ రెడ్డి, చంద్రయ్య, దేబవీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ సార్వజనిక గ్రంథాలయాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నిజామాబాద్‌లోని బాపూజీ సార్వజనిక వచనాలయంకు సంబంధించిన 2 ఎకరాల భూమిని కొంత మంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తక్షణమే అడ్డుకోవాలని బాపూజీ వచనాల పరిరక్షణ పోరాట క మిటి కన్వీనర్, మాజీ కౌన్సిలర్ కోనేరు సాయికుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్‌లో 1923 సంవత్సరంలో ఉన్న మూడు చారిత్రాత్మకమైన గ్రంథాలయాలు ఉరుకమారేడి గ్రంథాలయం, రైల్వే స్టాఫ్ గ్రంథాలయం, పూలంగ్ గులాంగ్ హైమదీ అంజుమన్ ఇస్తామియా దారులే ముతాలియా గ్రంథాలయంకు 1951లో బాపూజీ సార్వజనిక్ వచనాలయంగా పేరు మార్చబడిందన్నారు. కాగా ఈ గ్రంథాలయం పేరును కొంత మంది అవినీతి పరులు సుధాకరావు, గంగాధర్ తదితరులు కల్లు, సారాయి, లిక్కర్ వ్యాపారం చేసే వారు సిండికేట్‌గా మారి బాపూజీ వచనాలయం డిజిటల్ లైబ్రరీగా పేరు మార్చారని ఆరోపించారు. వచనాలయం ద్వారా వచ్చిన అద్దె డబ్బులు 80 లక్షలతో వారు తమ ఇష్టానుసారంగా 2 ఎకరాల స్థలంలో కట్టడాలను చేపడతున్నారని, అలాగే సిడిఎఫ్ నిధులను కూడా దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని గ్రంథాలయం స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలి




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ వెంకటదాస్

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రైవేటు యాజమాన్యాల చేతుల్లో బందీ అయిందని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వెంకటదాస్ చెప్పారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని విద్యా వ్యవస్థను కాపాడాలని కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డెమోక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ (డిఎటిఎ) అవిర్భావ సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే అసోసియేషన్ అధ్యక్షుడు డా.మొయినుద్దీన్‌తో కలిసి ఆయన లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన, నైపుణ్యత కలిగిన విద్యను అందించే లక్ష్యంగా డిఎటిఎ ఆవిర్భవించడం ఆనందాయకమన్నారు. యుజిసి, ఎఐసిటి, ఎఫ్‌ఎస్‌ఆర్‌సి నిబంధనలను పాటించకుండా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తూ నైపుణ్య విద్యను అందించడంలో విఫలం చెందారని ఆరోపించారు. విద్యా వ్యవస్థలో కొనసాగుతున్న అనేక రుగ్మతలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలని, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రజిత, శోభ, మల్లేష్, గణేష్, ఒరుగంటి రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



రోగులకు వైద్య పరీక్షలు

**అల్వాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** అల్వాల్ మచ్చబొల్లారంలోని సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత సురేష్ పర్యవేక్షణలో అరుందతి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మూడు వందలు మందికి పైగా రోగులకు వైద్యులు పరీక్షలు చేయడంతో పాటుగా అవసరమైన మందులను అందించారు. ఆపరేషన్‌లు అవసరమైన వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులోనూ పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సురేష్ పేర్కొన్నారు.

## పద్మశ్రీ అవార్డుకు లక్ష్మీనారాయణ పేరును ప్రభుత్వం సిఫార్సు చేయాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే, ఎంసిహెచ్ మాజీ మేయర్ ఎన్.లక్ష్మీనారాయణ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డుకు సిఫార్సు చేయాలని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సమితి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ఉద్యమంలో లక్ష్మీనారాయణ ఎంతో పోరాటం చేశారని, గన్‌పార్కుకు ఆయన పేరును పెట్టాలని, అలాగే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి అధ్యక్షుడు అల్లాదుర్గం సురేష్‌ముదిరాజ్, కన్వీనర్ బి. నారాయణముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ కులస్తులు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎంతో వెనుకబడి ఉన్నారని వీరిని బిసి డి గ్రూప్ నుంచి ఎ గ్రూప్‌లోకి మార్చాలని కోరారు. గతంలో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముదిరాజ్‌లను




సమావేశంలో మాట్లాడుతున్న నారాయణముదిరాజ్

లెక్క చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటుకు అవకాశం కల్పించలేదని, ఎంసిహెచ్ మేయర్‌గా ఉన్న లక్ష్మీనారాయణ అనుమతి ఇచ్చారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో సమితి నాయకులు బి.నర్సింహులు, కటికల శ్రీహరి, తోట సంజయ్, వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ సర్కిల్ డిప్యూటి కమిషనర్‌గా లావణ్య



జిహెచ్ఎంసి డిప్యూటి కమీషనర్ పదవి భాద్యతలు చేపట్టిన డి.లావణ్యను సన్మానిస్తున్న సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**బేగంబజార్, ఫిబ్రవరి 23ప్రభాతవార్త:** గోషామహల్ సర్కిల్ 14 జిహెచ్ఎంసి డిప్యూటి కమీషనర్‌గా డి.లావణ్యపదవి భాద్యతలు చేపట్టారు. అబిడ్స్‌లోని సర్కిల్ కార్యాలయంలో ఆమెను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులుఎన్. ఆర్.లక్ష్మన్ రావుగుప్త మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమెను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో బండారి హరి, నరేష్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన కటారి గౌరీ శంకర్



**బేగంపేట ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

కుల గణనలో పాల్గొనని వారి కోసం ప్రభుత్వం ఈ నెల 28వ తేదీ వరకు మరో అవకాశం కల్పించిందని, దీన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కటారీ గౌరీ శంకర్ అన్నారు. 1931 తర్వాత దేశంలో మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కులగణన చేపట్టారని ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కటారి గౌరీ శంకర్ అన్నారు. ప్రజాభవన్‌లో కుల గణనపై జరిగిన చర్చలో ఆయన పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. మార్చి 1 నుంచి 5వతేదీ వరకు అసెంబ్లీలో దీనిపై తీర్మానం చేస్తారని ఆయన తెలియజేసారు. కులగణన సర్వే నిష్పాక్షికంగా జరిగిందని, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు దీనిపై చర్చించేందుకు ఎక్కడికి వచ్చినా తాము సిద్ధమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన సకల జనుల సర్వే వివరాలు ఇంత వరకు ప్రజల ముందు పెట్ట లేదని ఆయన విమర్శించారు.

## వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్‌గా హరిత



తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన ఐ.ఎ.ఎస్ హరిత సన్మానం

**గన్‌ఫౌండ్రి, ఫిబ్రవరి 23ప్రభాతవార్త:**

తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన హరితను తెలంగాణ వాణిజ్య పన్నుల నాన్‌గజిటెడ్ సెంట్రల్ అసోసియేషన్ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ వాణిజ్య పన్నుల నాన్‌గజిటెడ్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రహమత్‌అలీ, అసోసియేట్ అధ్యక్షులు హరిప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాస రావులు డైరెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన హరితను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వాణిజ్య పన్నుల శాఖ డైరెక్టర్ హరిత మాట్లాడుతూ ప్రస్తుతంఆర్థిక సంవత్సరం చివరిలో ఉన్నట్లు తెలిపారు. కనుక అందరు కష్టపడి పని చేసి పన్నులు వసూళ్లు చేసి ముందుంజలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపఅధ్యక్షులు మధు, మాలిక్, క్రాంతి, రవీంద్ర నాయక్, నాగునాయక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువతరం దేశానికి సేవ చేయాలి

### -ఐఎఎస్ అకాడమీ ఛైర్మన్ కృష్ణ ప్రదీప్

**బేగంపేట ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

యువతరం సివిల్ సర్వీసులను కెరీర్ ఆధారితంగా గ్రహించి దేశానికి సేవ చేయాలని ఐఎఎస్ అకాడమీ ఛైర్మన్ కృష్ణ ప్రదీప్ అన్నారు. బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పబ్లిక్ అడ్మిన్ స్ట్రేషన్ విభాగం మరియు మేరీ పార్కర్ క్లబ్ పౌర సేవల తయారీపై ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో సివిల్ సర్వెంట్ల ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. గౌరవ అతిథిగా హాజరైన వి.భవానీ శంకర్ మాట్లాడుతూ మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన విజయవంతమైన మహిళా సివిల్ సర్వెంట్ల ప్రేరణతో నిరంతరం కష్టపడి పనిచేయాలని అన్నారు. డాక్టర్ భవానీ శంకర్ ప్రశ్నాపత్రం నమూనాను చర్చించి విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి సిలబస్ ,ప్రభుత్వ విధానాల సమాచారాన్ని అందించే రాజ్యసభ ఛానెల్ ప్రాముఖ్యతను చదవడానికి నొక్కి చెప్పారు. లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ టి.భాస్కర్ రెడ్డి, డాక్టర్ మృదులా ,డాక్టర్ కె.కమలా, డాక్టర్ ఎన్.విజయ రాఘవి, డాక్టర్ ఎం.రామాచారి, లెఫ్టినెంట్ కృష్ణప్రియ, డాక్టర్ ఎం.మధుకర్, డాక్టర్ సంధ్యా, డాక్టర్ జి.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయమశాలకు నిధులు మంజూరు చేయిస్తా

### -బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్



కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోయిన్‌పల్లి చింతలబస్తీ జైరామ్ వ్యాయమశాలలో కమిటీ సభ్యులు ఆదివారం నిర్వహించిన కాళికమాత శాంతి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో మాట్లాడి 20 లక్షల రూపాయల ను వ్యాయమశాలకు ఇచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ వ్యాయమశాల నుండే శారీర దాదుర్యంతో పాటు, రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని పాత రోజులను గుర్తు చేసుకున్నారు. జైరామ్ వ్యాయమ శాల 75 సంవత్సరాల చరిత్ర కలిగిందని, ఇక్కడి నుండి ఎంతో మంది జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. మానసిక ఒత్తిడి లోనైతే వ్యాయమం చేస్తే దూరమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, దామోదర్, బచ్చన్ రాజు, దిలీప్, సందీప్, గిరి, హరీష్, సాయి కిషోర్, భరత్, పోతరాజు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లాస్యనందిత మొదటి వర్ధంతి



మాజీ ఎమ్మెల్యే లాస్యనందిత వర్ధంతి నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం వెస్ట్ మారేడ్పల్లిలో బీఆర్ఎస్ నాయకురాలు రాపోలు మాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కాంటెస్టూడి ఎమ్మెల్యే నివేదిత బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాసులు ప్రారంభించారు. 6వ వార్డ్ నందమూరి నగర్‌లో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే లాస్య నందిత వర్ధంతి కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు శివ ఉమాకాంత్ నవీన్ కామేష్ రాజు యాదవ్ శ్రీనివాస్ రెడ్డి ముఖేష్ లు పాల్గొన్నారు .

## పశువుల సంత తరలించి స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలి

### -పెద్దఎత్తున సంతకాల సేకరణ

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :**

మోతీనగర్ ప్రాంతంలోని బబ్బుగూడ గ్లాస్ ఫ్యాక్టరీని ఆనుకుని ఉన్న పశువుల సంతను తరలించి ఆ స్థలంలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ పెద్దఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం అవంతినగర్ తోట, అంతినగర్ ఈస్ట్ ప్రాంతంలో కె.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. పార్టీలకు అతీతంగా ఈ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. స్టేడియం నిర్మాణానికి స్థానిక ప్రజలు తమ వంతుగా పూర్తి మద్దతను సంతకాల రూపంలో వ్యక్తపరిచారు. నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ సత్యనారాయణ, జి.వెంకట రమణ, కండోదరరావు, జీ.మోహన్‌రెడ్డి, యు.నారాయణ, పి.రవీందర్‌రెడ్డి, ఎమ్ లక్ష్మారెడ్డి, రమణారెడ్డి, జీ.రమేష్, ప్రభాకర్ తో పాటు వివిధ అసోసియేషన్ల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## దాశరథి ఆరుద్రల సాహిత్యం నేటి సమాజానికి అవసరం

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఆధునిక తెలుగు సాహిత్యరంగంలో తమ కవిత్వంతో ఓ వినూత్నశకాన్ని సృష్టించిన మహాకవులు దాశరథి, ఆరుద్ర అని ప్రముఖ విమర్శకులు, పాత్రికేయులు తెలకపల్లి రవి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితి దాశరథి ఆరుద్ర శతజయంతి సందర్భంగా సాహిత్య సమాలోచన సదస్సులో ముఖ్య అతిథిగా తెలకపల్లి రవి మాట్లాడుతూ... అవినీతికి, అరాచకపాలనకు ఎదురు తిరిగి తన కలాన్నే ఆయుధంగా ఎక్కుపెట్టి సింహగర్జన చేశాడు మహాకవి డా.దాశరథి. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం వంటి కవితాసంపుటాలు దాశరథి కవితావేశాన్ని చాటి చెబుతాయన్నారు. ఖుషీఖుషీగా అంటూ ఎన్నో సినిమాపాటలు రాసి వెండితెరపై తన ముద్రను పదిలంగా ప్రతిష్ఠించారని తెలిపారు. తెలంగాణ పోరాట దృక్పథంతో త్వమేవాహం వంటి కావ్యాన్ని రాసిన మహాకవి డా.ఆరుద్ర. దానిని ప్రచురించింది దాశరథి అని గుర్తుచేశారు. సమగ్రాంధ్ర సాహిత్యం ఆయనను గొప్ప పరిశోధకుడిగా నిలబెట్టిందని, వేమన, గురజాడలపై ఆయన రాసిన విమర్శాగ్రంథాలు ఆయనను గొప్ప విమర్శకుడని చాటి చెబుతున్నాయన్నారు. ఊహలు గుసగుసలాడే అంటూ వెండితెరపై తన పాటల సంతకాలు చేసిన వ్యక్తి ఆరుద్ర అని తెలిపారు. తెలంగాణ సాహితి మంచి ఒరవడిని తీసుకువచ్చిందన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, కవి యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ సాహితి విన్నూత్న కార్యక్రమాలు చేస్తుంది. అందులో భాగంగానే ఈ ఇద్దరు మహాకవుల శతజయంతి సమాలోచన సదస్సు నిర్వహించడం. ఉభయ రాష్ట్రాల్లో ఎవరూ చేయని పని ఇది అని అన్నారు. ఈ సదస్సులో తెలంగాణ సాహితి నాయకులు సలీమ, శరత్ సుదర్శి, పేర్ల రాము, ముజాహిద్ అలీ, మేరెడ్డి రేఖ, ఖాజా మైనుద్దీన్, మహేష్ దుర్గే, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పాత్రికేయులు తెలకపల్లి రవి

## రసూల్‌పురాలో మెగా హెల్త్ క్యాంపు



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ డీజీపీ హుడా సాహెబ్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు లీ ఫార్మా వంటి కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మాజీ డిజిపి హుడా సహాబ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ 2 వ వార్డ్ రసూల్‌పురా, గన్ బజార్‌లో లీ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో క్రియా సంఘ సొసైటీ (కెఎస్ఎస్) సహకారంతో నిర్వహించిన నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేజన సుఖినోభవంతు, సమాజ సేవలో భాగంగా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి పది లక్షల విలువచేసే మందులను రోగులకు ఉచితంగా పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అల్లా వెంకట్రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి ఎల్ వెంకట్రావు, సివి రావు క్రియాసంగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి నయీమ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు

## బోగస్ పత్రాలతో విలువైన స్థలం కబ్జా

**పంజగుట్ట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త):**

భోగస్ పత్రాలతో విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం..బంజారాహిల్స్ లో రూ 150 కోట్ల స్థలం కబ్జాకు కొందరు యత్నించారు. భూమిని కబ్జా చేసేందుకు జలమండలి విజిలెన్స్ హోం గార్డుకు బెదిరించారు. బోగస్ పత్రాలతో 1.20 ఎకరాల స్థలంలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అడ్డుకున్న హోం గార్డుకు చంపేస్తామని బెదిరింపులకు దిగారు. బలవంతంగా కబ్జాదారులు జలమండలి బోర్డు పీకేశారు. తట్టిఖానా సెక్షన్ జలమండలి మేనేజర్ రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కబ్జాకు ప్రయత్నిస్తున్న పి.పార్థసారథి అతడి అనుచరుల మీద బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారును ఢీకొట్టిన టిప్పర్..ఒకరి మృతి

**దుండిగల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగా మరొకరు తీవ్రగాయాలపాలైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దూలపల్లి గ్రామానికి చెందిన నాగవంశీ(22) ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో ఆదివారం నాగవంశీ తన కారులో ఉదయం 6గంల సమయంలో మియాపూర్ నుండి గండిమైసమ్మకు వస్తుండగా భౌరంపేటలోని స్నేక్‌పార్క్ సమీపంలోకి చేరుకోగానే గండిమైసమ్మ నుండి మియాపూర్ వెళ్తున్న టిప్పర్ అతివేగంతో నిర్లక్ష్యంగా దూసుకువచ్చి కారును ఢీకొట్టింది. ఈప్రమాదంలో కారు నడుపుతున్న నాగవంశీ తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాగా కారు వెనుకాల వస్తున్న బైక్ కారును ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వెంకట్ తీవ్రగాయాలపాలైయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రున్ని చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## రాష్ట్రపతి నిలయంలో అలరించిన కళా సంధ్య

**అల్వాల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఆదివారం కళా సంధ్య కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ప్రతి శని, ఆదివారాలులో కళా సంధ్య పేరిట దేశ విదేశాలకు చెందిన నృత్య రూపకాలను ప్రదర్శించడం జరుగుతుంది. మంగళవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు శనివారం ఉదయం 10 గంటలు నుంచి 7 గంటలు వరకు రాష్ట్రపతి నిలయాన్ని పౌరులు సందర్శనం కోసం తెరిచి ఉంటుతున్నారు.



నృత్య ప్రదర్శనలో కళాకారులు

## ఎమ్మెల్సీఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఆదిలాబాద్, నార్నూల్, ప్రాంతాల్లో పర్యటించి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి పట్ట భద్రులు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత చిర్రబోయిన సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో కన్నుల పండువగా మల్లన్న జాతర



వట్టినాగులపల్లిలో మల్లన్నకు మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్న భక్తుల దృశ్యం

**నార్సింగి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** గండిపేట మండలంలోని వట్టినాగులపల్లి గ్రామంలో ఆదివారం మల్లన్న జాతర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. గొల్ల,కురుమలంతా కలిసి మల్లన్న జాతరను వైభవంగా జరుపుకున్నారు. తమ సంస్కృతి, సాంప్రదాయ బద్ధంగా డోలు దరువుకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, మల్లన్న భక్తిగీతాలపాన చేస్తూ జాతరను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తలపై గంపలను పెట్టుకొని మల్లన్నకు తమ మొక్కులను చెల్లించుకున్నారు. అచ్చం కొమురవెల్లిలో ఉన్న మల్లన్న వేడుకల వలనే వట్టినాగులపల్లిలో ఉత్సవాలు నిర్వహించుకొని, భక్తులంతా ఆనందభరితులయ్యారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR. O.S.NO. 906 OF 2023**

BETWEEN:
**Shri. Mamidi Sanjeeva Reddy ...Plaintiff**
AND
**Shri M. Balwanth Reddy & 7 Others ...Defendants.**

TO,
**1). Smt. Gorantal Nagaveni,** W/o. Ch. Venkata Ramana Kumar, Aged: 42yrs, Occ:- House Wife, R/o.kakloor Village, Shabad Mandal, Ranga Reddy District. (Defendant No.8)

Whereas the above-mentioned plaintiff filed the suit for Partition and Separate Possession, Cancellation of Gift Deeds & Sale Deed against the defendants. That the above said suit stands posted on **12/3/2025,** Defendant No.8 of you in the above said suit are hereby order by the above said Hon'ble Court to appear either in person or through counsel on 12/3/2025, at 10.30 A.M., before the above said Court in case of any objections. In case of default to appear in person or through counsel on **12/3/2025 at 10.30 AM,** the said O.S., will be heard and determined in your absence exparte.

//BY THE ORDER OF THE COURT//

**Sd/- M/s. Y. SHASHIDHAR REDDY & ASSOCIATES ADVOCATES**
O/o.12-13-367/B, Opp: Vinodam Nirupam Apartments, Street No.19, Taranaka, Secunderabad Hyderabad.500017.
**Cell No. 9392029160**

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL-MALKAJGIRI DIST. AT : MALKAJGIRI O. S. No. 78 of 2025**

BETWEEN
**Smt. Mili Pal and others ...Plaintiffs**
AND
**1) The Tahsildhar,** Malkajgiri Mandal, Medchal Malkajgiri Dist.
**2) All concerned ...Defendants**

**NOTICE**

Whereas the above plaintiffs have filed the above suit for declaring them as only legal heirs of **Late Sri Anath Bandhu Guha,** in respect of the suit schedule of property Residential Flat No.3, First Floor of the residential complex, "RAMACHANDRA APARTMENTS" on plot No.35, under Sy. No. 298/1 and 303/1, with built up area of 729 Sft, extent of site 43.64 Sq. Yds. U/D, situated at Officer's colony, Safilguda, Malkajgiri Municipality, Medchal Malkajgiri Dist. The Flat bounded by : North : Passage & Flat No.2, South : Staircase & Flat No.6, East : Flat No. 4, West : Open Area., vide document No. 3923 of 2007, SRO Malkajgiri, Medchal Malkajgiri District (herein called the said property) And consequential reliefs prayed in the suit against the above defendants if any person/persons having claim or any objection may appear before this Hon'ble court on **03-03-2025 at 10.30 AM** in person / their advocate otherwise the above case will be heard and determined on the merits in your absence according of law.

// BY ORDER OF THE COURT//

**M. KIRAN KUMAR, Y.K. DAYASHANKAR ADVOCATES**
#42-531/A, Green Hills Colony Moulali, HYDERABAD – 40,
**Mobile No. 9398842990**

**PUBLIC NOTICE**

It is hereby informed to all the General Public that my client SRI SUNCHU DEVADASS, S/o Late S.Mallaiah being Chief Functionary Back 2 Back had lost its Original Registered Gift Settlement Deed bearing Document No.828/2014, Dated 27.01.2014, in respect of West Facing and Village Approach Road facing Agriculture Land admeasuring Ac.2.10 Gts or 0.90 Hectors in Sy.No.926/A, situated at Panchayath Limits of Madanpalli Village, H/o Kollur, Alair Mandal, Nalgonda District and bounded on North: Land belonging to Sanjay M & Others, South: Land belonging to Back 2 Back, East: Land belonging to A.Mallaiah, West: Madanpally Village Road when he was travelling from KOthapet Old Fruit Market to Uppal.

If any person or persons finds the said Original Registered Gift Settlement Deed bearing Document No. 828/2014, Dated 27.01.2014, the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client.

Hence this Public Notice.

**Sd/- B. JEEVAN KUMAR Advocate**
Flat No.101, Padmavathi Plaza Apartments, Chitra Layout Colony, L.B.Nagar, Near R.R.District Court, Hyderabad – 500 074
**Phone: 9959360060**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD O.S. No. 4409 of 2024**

Between:
**Mohammed Abdul Mujib ...Plaintiff**
A N D
**Thumma Nithin Pal Reddy ...Defendant**

To,
**Thumma Nithin Pal Reddy** S/o Thumma Kiriti Reddy, Aged about 31 years, Occ: Private Employee, R/o Tenant in Flat No.401, 4th Floor, Premises bearing Municipal No. 6-3-1177/A/B, Tanveer Residency, Hussain Nagar, Beside Maqtha, Begumpet, Hyderabad and also R/o H.No. 9-75/2B, Mahatma Nagar, ThimmapurMandalam, Karimnagar Dsitrict, T.S. **...Defendant**

Sir,
Please take Notice that the above-named plaintiff has filed the above suit for Eviction, Arrear of Rents and Damages against you and another in respect of Flat No.401, 4th Floor, Premises bearing Municipal No. 6-3-1177/A/B, Tanveer Residency, Hussain Nagar, Beside Maqtha, Begumpet, Hyderabad, Telangana State and the said suit is stands posted to **18-03-2025 at 10:30 AM** for your appearance. If you failed to appear on the above said date and time either in person or through an Advocate, the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

**M. REKHA RANI M.A, LLM ADVOCATE**
H.No.4-1-509, 2nd Floor, Troop Bazar, Hyderabad, Pine Code: 500001 **Cell No: 7981752256**

**IN THE COURT OF THE HON'BLE V ADDL.DISTRICT AND SESSIONS JUDGE, RANGAREDDY DISTRICT, AT: LB NAGAR O.S.No: 834 of 2024**

Between:
**1. Sri. Surya Suresh Nunna,** S/o. Sri N.V. Krishna Murthy, Age: 59 years, Occ: Govt. Employee,
**2. Vamshi Krishna Nunna,** S/o. Surya Suresh Nunna, Age:31 years, Occ: Private Employee,
**3. Chaitanya Krishna Nunna,** S/o. Surya Suresh Nunna, Age: 28 years, Occ: Private Employee,
All are R/o.H.No.5-5-401, Prashanth nagar, Vanasthalipuram, Hayathnagar Mandal,Ranga Reddy District-70 **...Plaintiffs**
AND
**1. The Tahsildar,** Hayathnagar Mandal, Ranga Reddy District.
**2. The Tahsildar,** Rajendranagar Mandal,Ranga Reddy District.
**3. The Tahsildar,** Kothur Mandal, Ranga Reddy District.
**4. All Concerned ...Defendants**

To,
**All concerned (Defendant no.4)**

Whereas the above-named plaintiffs instituted a Suit for Declaration to declare them as Legal heirs of **Late Smt. Kompala Vasantha Kumari** W/o. Sri. Surya Suresh Nunna who died on 09.03.2024, leaving behind the plaintiffs herein as her legal heirs and to succeed to her estate, the same is posted to **15-04-2025 at 10-30 A.M** for appearance of the person or persons who are having any claim. Therefore, you are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.

(By Order of the Hon'ble Court)

**Sd/- V. RAMESH KUMAR, Advocate**
H.No. 18-7-739/30/1/C, Jnana Bharathi Model High School, Gowlipura, Behind Gandhi Statue, Hyderabad-500 053.
**Cell Nos.: 9440424370/9848724370**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చీఫ్ విఫ్



నూతన వధువరులను ఆశీర్వదీస్తున్న మహేందర్‌రెడ్డి

**పెద్దేముల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** నూతన వధువరులను ప్రభుత్వ చీఫ్‌విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి ఆశీర్వదించారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి ఎస్ఆర్ఆర్‌గార్డెన్‌లో ఆదివారం పెద్దేముల్ మండలం ఇందూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రకాష్ కుమారుడు రమేష్, తన్వీల వివాహానికి పట్నం మహేందర్‌రెడ్డి హజరై నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నూతన వధువరులను ఆశీర్వదించిన వారిలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి,అంజయ్య, మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మొగులప్ప, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, డివై నర్సిములు, రుద్రారం మహిపాల్‌రెడ్డి, శివానందం,ముకుంద్‌రెడ్డి, కోహీర్ రవిశంకర్, చిన్న రాజన్న, బుచ్చిరెడ్డి, ఇందూరు నరేదర్, శ్రీకాంత్‌రెడ్డి, నారాయన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు వాయిదా

**షాద్‌నగర్, ప్రభాతవార్త,ఫిబ్రవరి 23 :** విద్యార్థుల పరీక్షల నేపథ్యంలో ఈనెల 24, 25వ తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా మహాసభలు వాయిదా వేస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రణయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షుడు ఆర్తిక్, టౌన్ కార్యదర్శి శివ శంకర్, నాయకులు అశోక్, వినయ్, విశాల్, ముకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్నల పేరిట ఎంత సేవ చేసినా తక్కువే
### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 23 :** ఈ సృష్టిలో అమ్మ నాన్నల రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని, వారి జ్ఞాపకార్థంగా సామాజిక సేవలు చేయడం ఎంతో అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డిలు అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మాజీ జడ్పీటీసీ మంచిరేవుల సాయికృష్ణ ఆయన తల్లిదండ్రులు కీర్తిశేషులు మంచిరేవుల జంగయ్య, భీమమ్మల జ్ఞాపకార్థంగా కళ్యాణ మండపాన్ని నిర్మించి దేవస్థానానికి అప్పగించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుథ్ రెడ్డిలు ఈ కళ్యాణ మండపాన్ని ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు ఇరువురు ఎమ్మెల్యేలు రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కళ్యాణం మండపం నిర్మించిన సాయికృష్ణ దంపతులను వారు అభినందించారు. కన్న తల్లిదండ్రుల పేరిట సేవ చేయడం పూర్వ జన్మ సుకృతం అని, వారు లేకపోయినా సామాజిక సేవ చేయడం ఎంతో పుణ్యం అని, వారి పేరిట ఎన్ని సేవలు చేసినా తల్లిదండ్రులకు సేవ చేసినట్టేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆశన్న గౌడ్, చంద్రశేఖరన, మల్లికార్జున్, ప్రేమ్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ మెన్ క్లబ్ మూర్తి కన్నుమూత

**చిక్కడపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** యడవల్లి శ్రీరామమూర్తి ఇవాళ ఉదయం చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కనుమూశారు. గత కొంత కాలంగా హృద్రోగంతో బాధపడుతూ పరిస్థితి తీవ్రం అవడంతో చెన్నై ఆసుపత్రిలో చేరారు. మూడు రోజుల క్రితం "క్షేమంగా తిరిగి వస్తాను" అని మిత్రులకు ఆసుపత్రి నుంచి మెసేజ్ పంపించారు. అయనకున్న విల్ పవర్ తో త్వరగా కోలుకుంటారని భావించారు, కానీ, ఇవాళ ఉదయం చనిపోయిన దుర్వార్త తెలిసింది. యడవల్లి శ్రీరామమూర్తి అంటే అంతగా తెలియక పోవచ్చు చాలామందికి వైజ్ మెన్ క్లబ్ వైఎస్ఆర్ మూర్తి గా సుపరిచితులు గత 50 ఏళ్లుగా హైదరాబాద్ లో వైజ్ మెన్ క్లబ్ పేరిట అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ప్రచారాన్ని ఇష్టపడకుండా సంతృప్తి కోసం సొంత డబ్బులు ఖర్చు చేస్తుంటారు. అలాంటి అరుదైన ఆణిముత్యం, గొప్ప కళా పోషకులు అందరికి ఆత్మీయ మిత్రులు వై.ఎస్.ఆర్.మూర్తి కనుమూయడం చాలా విచారం కలిగిస్తున్నదని పలువురు అభిప్రాయపడ్డారు.

**మూర్తి మరణం గానసభకు తీరనిలోటు**

వైజ్‌మెన్ క్లబ్ పూర్వ క్షేత్రాధికారి వైఎస్ఆర్.మూర్తి మరణం త్యాగరాయ గానసభకు తీరనిలోటని ఆ సంస్థ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి సంతాపం తెలిపారు. త్యాగరాయ గానసభ పాలకవర్గంలో వివిధ పదవులను అనుభవించిన వైఎస్ఆర్.మూర్తి, కళాపోషకులుగా, కళారంగాన్ని ఎంతో ప్రోత్సహించారని కీర్తించారు.

## కాలనీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే తలసాని



డీఎస్ఎం కాలనీ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్‌లోని డీఎస్ఎం కాలనీ అభివృద్ధి కమిటీకి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఆదివారం తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కాలనీకి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాలనీ చైర్మన్ నోమానోద్దీన్, అధ్యక్షుడు జమీర్, ప్రధాన కార్యదర్శి మన్నన్, ఉపాధ్యక్షుడు శంషీర్, అబ్దుల్ రహీం, సర్దార్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి.రాజాసింగ్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌లు

**అఫ్జల్‌గంజ్,ఫిబ్రవరి 23ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తమ వంతు కృషి చేస్తున్నట్లుగోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్అన్నారు.ఈమేరకు జాంబాగ్ డివిజన్ పరిధిలోనిమాలకుంట, హిం దీనగర్‌లైన్‌లో సుమారు 35 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను జాంబాగ్‌డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌తో కలిసి శంఖు స్థాపన చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు వి. గోపాల్,రవీందర్ సింగ్, శైలేందర్,ఎం. కృష్ణ,గణేష్, వెంకటేష్ యాదవ్,రామకృష్ణ,రేణుక,రఘు,జగపతి,సందీప్ పాల్గొన్నారు.

## తుకారాంగేట్‌లో వ్యక్తి అదృశ్యం

**కంటోన్మెంట్,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైయ్యాడు. ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ సాయి నగర్ లో నివాసం ఉంటున్న వెంకటేశ్ 40, అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీన ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఎక్కడ వెతికిన అతని ఆచూకీ తెలియకపోవడంతో అతని భార్య క్రిష్ణ వేణి, తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసును తుకారాంగేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడాభివృద్ధికి యువనాయకుడి అభినవ ముందడుగు

### క్రీడలు కూడా విద్యకు సమానమే....
### యువనాయకుడు తుప్పర రవీందర్....



తుప్పర రవీందర్‌ను సన్మానిస్తున్న యువకులు

**కొత్తూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సేవ భావంతో క్రీడల అభివృద్ధి యువతకు మార్గదర్శిగా నిలుస్తాయని యువనాయకుడు తుప్పర రవీందర్ అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ వాడలో యువనాయకుడు తుప్పర రవీందర్ తన సొంత ఖర్చులతో క్రీడాభివృద్ధికి ముందడుగు వేశారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద క్రీడాకారుల కోసం ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేసి, వాలీబాల్ కిట్, ఐమాక్స్ లైట్స్, కుర్చీలు అందజేశారు. ఈసందర్భంగా క్రీడాకారులు తుప్పర రవీందర్‌ను శాలువాతో ఘనంగా సత్కారించి ఆయన సేవాభావానికి కృతజ్ఞతాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల ద్వారా తమ ప్రతి భను మెరుగుపర్చుకోవాలన్నారు.కార్యక్రమంల కర్రోళ్ల లక్ష్మయ్య, బి.సురేందర్, జి. నవీన్, జి.వినోద్, టి.అనిల్, బి.నాగేష్, చింటు, క్రీడాకారులు ఉన్నారు.

# వ్యాపారుల చేతిలో మోసం పోయిన అంధ దంపతులు

**యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వడ్డీ ఆశ చూపించి అంధులను సైతం మోసగించిన వ్యాపారులు......నెల నెలా పైసలు ఇస్తామంటూ నమ్మబలికి అంధ దంపతులను యాచకుల్లా, కళ్ల అరిగేలా తిప్పుకుంటున్న సదరు వ్యాపారులు. డబ్బులు అడిగితే నిర్లక్ష్య సమాధానంతో పాటు దిక్కున్నకాడ చెప్పుకోండంటూ బెదిరింపులు...వివరాలలోకి వెళ్తే రహమత్‌నగర్ డివిజన్ ఎస్సీఆర్ హిల్స్‌లోని ప్రతిభానగర్(బ్లైండ్ కాలనీ)లో నివసించే ఎస్.కామయ్య, నాగమణి అంధ దంపతులు వీళ్లు గతంలో మలక్‌పేట వికలాంగుల పీసీబీసీలో కుర్చీలు అల్లటం వంటి పనులను చేసుకుంటూ జీవనం సాగించే వారు. 2012లో రిటైర్డ్ కాగా వారి పిల్లల వివాహాల కోసం అరెకరం పొలం అమ్మి ఆ డబ్బుతో వివాహాలు జరిపించారు. మిగిలిన డబ్బును 2019 సంవత్సరంలో బోరబండ భరత్‌నగర్‌కు చెందిన జగదీష్, మహేష్ అనే వ్యక్తులు వారి వ్యాపారాల కోసం అంధ దంపతులకు వడ్డీ ఆశచూపించి మొదట్లో రూ.1.50 లక్షలు తీసుకుని తర్వాత రూ.3.50 లక్షలు తీసుకున్నారు. ఒక సంవత్సరం వరకు డబ్బులు చెల్లించి తర్వాత నుంచి వాళ్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తనకు అసలు చెల్లించినా డబ్బులు ఇస్తే సాలు అని వాపోయారు. అయితే ప్రతిభానగర్ నుంచి బోరబండ భరత్‌నగర్ వరకు దాదాపు 2 కిలోమీటర్ల వరకు ఎలాంటి ప్రయాణ సౌకర్యాలు ఉండవు అసలే కొండల ప్రాంతం ఆపై భార్యభర్తలు ఇద్దరు అంధులు కావడంతో ఒకరు చేయి ఒకరు పట్టుకుని ఆ వ్యాపారుల దగ్గరకు ప్రతి రోజూ తిరగటం భారంగా మారిందని తెలిపారు. నిత్యం వాళ్ల షాపు వద్ద గంటల కొద్దీ కూర్చోవటం డబ్బులు తీసుకున్న వాళ్ల నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుండటంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. తమకు న్యాయం చేయాలంటూ చివరికి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లామని ఆ వ్యాపారులు డబ్బుల విషయమై నోటు కూడా వ్రాసి ఇచ్చారని అయినా తమకు న్యాయం జరగడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తమకు న్యాయం జరిగేయాల చూడాలని కోరుతున్నారు.

### బిజెపి ద్వారానే తెలంగాణ ప్రజలకు మంచి జరుగుతుంది:ఎంపీ ఈటల



తెలంగాణ ఉద్యమ నేత నవీన్ బృందానికి కండువాతో పార్టీలో చేర్చుకున్న ఎంపీ ఈటెల, రామ్ ప్రదీపు

**కుషాయిగూడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త.** బిజెపి అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజల కష్టాలు తీరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ సబ్యులు ఈటెల రాజేందర్ జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలోని ఎస్‌బి కాలనీ మీర్పేటకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నవీన్ మరో 50 మంది కార్యకర్తలు నాయకులతో కలిసి బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి, బిజెపి మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్బి కాలనీ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలే ప్రయోగశాలలు కావాలి:సుమన్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పాఠశాలలే ప్రయోగశాలలు కావాలని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, సినీనటుడు సుమన్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నారాయణ సిఒ పిండి పుల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న పాఠశాలలో ఆదివారం అన్వేషణ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించగా గెస్ట్ఆఫ్ హానర్ జిఎం గోపాల్‌రెడ్డితో కలిసి సుమన్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ అన్వేషణ 2025 కార్యక్రమంలో ప్రదర్శించిన రోబోతో అగ్నిమాపక యంత్రం, సెన్సార్‌ను ఉపయోగించి రోడ్డు ప్రమాదాలను నియంత్రించే యంత్రం, సాటిలైట్ కమ్యూనికేషన్, కాలుష్య నివారణ, వ్యవసాయ రంగంలో ఉపయోగపడే ఆధునిక యంత్రాలు, వివిధ వనరులతో విద్యుత్ తయారీ విధానం, మానవ శరీర భాగాలైన గుండె, మెదడు, ఊపిరితిత్తులు, కాలేయం పనిచేయు విధానం తీసుకోవలసిన జాగ్రత్తలు, గణితశాస్త్రంలో పజిల్స్, రసాయన శాస్త్రంలో వివిధ వాయువుల తయారీ విధానం అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులను కొనియాడారు. ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సుమన్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ వెంకటరెడ్డి, హైదరాబాద్ సిఒ స్కూల్స్ డీన్ మదనాచారి, ఏజీఎం సదాశివుడు, ఆర్ఎంఒ హెడ్ గురునాథం, పాఠశాల ప్రిన్సిపల్స్ నాగరాణి, సురేష్, అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్, ఏవో శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సెల్‌ఫోన్లకు విద్యార్థులు బానిసలు కావద్దు: డాక్టర్ రాధాకృష్ణ



ముఖ్య అతిథి డాక్టర్ రాధాకృష్ణను సన్మానిస్తున్న లార్డ్స్ ఛైర్మన్ బీరప్ప, వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిలు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సెల్ ఫోన్లకు విద్యార్థులు బానిసలుగా మారవద్దని ప్రముఖ కిడ్నీ వ్యాధి నిపుణుడు డాక్టర్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనున్న ఆర్ఎన్‌రెడ్డిలోని లార్డ్స్ విద్యా సంస్థలకు చెందిన శ్రీ విద్యావాణి హై స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో రిథమ్-2025 పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాసంలో సెల్ ఫోన్ చూడడం వ్యసనం అయ్యిందని అన్నారు. అవసరం ఉన్న మేరకే ఫోన్‌ను వాడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా చదువుకునే స్కూల్ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేటట్లు చూడాలనీ ప్రధానంగా చిన్నారులకు ఫోన్లు అసలే ఇవ్వకూడదని ఆయన కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు దిశా నిర్దేశనం చేస్తూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లార్డ్స్ విద్యా సంస్థల లక్ష్యమనీ ఆ దిశగా యాజమాన్యం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. చదువులతో పాటు ఇతర ప్రతిభా పాటవాల విషయంలో విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతున్నదని వారు వెల్లడించారు. కాగా వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తితో పాటు వివిధ అంశాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్‌కుమార్, ఆర్ఎన్‌రెడ్డినగర్ బ్రాంచి ప్రిన్సిపాల్ కిసన్‌రావు, ఇంఛార్జి చంద్రకళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి : చేతన

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రి నిర్వహకులు కృషి చేయాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడ స్ట్రీట్‌నెం.7లోని డాక్టర్ దీరజ్ పెయిన్ రిలీఫ్ సెంటర్‌ను ఆమె సందర్శించి రోగులకు ఉచితంగా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోగులకు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

### పిల్లలకు స్వీయ రక్షణ విద్యలను నేర్పాలి: మాజీ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** బాల్యం నుండే పిల్లలకు స్వీయ రక్షణ విద్యలను నేరా ్పలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సూచించారు. బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలోని మున్సిపల్ గ్రౌండ్స్‌లో ఆదివారం డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ బెల్టుల పరీక్షలను నిర్వహించి బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పారిజాత గ్రేడింగ్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన వారికి బెల్టులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలనీ ముఖ్యంగా బాలికలకు స్వీయ రక్షణ విద్యలను నేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గట్టు బాలకృష్ణ, మార్షల్ ఆర్ట్స్ గ్రాండ్ మాస్టర్, శిక్షకులు పాల్గొన్నారు.

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ వాది-ఎ-ఉమర్ కాలనీలో నూతనంగా ఏర్పాటైన బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సమయాన్ని వృధా చేస్తూ దుర్వ్యసనాల వారిన పడి తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. చదువు, క్రీడలు, స్వయం ఉపాధి తదితర మంచి మార్గాల వైపు దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్లా సాది, మైనారిటీ నాయకులు దస్తగిర్, శంషుద్దీన్, యూసుఫ్ పటేల్, హమీద్ అలీ, మిరాజ్, మతిన్ పటేల్, జీషాన్, మగ్దూంలతో పాటు సిల్వేరి సాంబశివ, సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌కు ఎమ్మెల్యే సత్కారం



రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.బసవరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మూడు దశాబ్దాల పాటు ఒయులో పనిచేసిన ప్రొ.వెంకట బసవరావు కర్నూల్‌లోని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా నియమితులు కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రొ.వెంకట బసవరావు నివాసానికి చేరుకుని ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో నివాసం ఉండే ప్రొ.వెంకట బసవరావు రాయలసీమ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌గా నియమితులు కావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, జి.శ్రీనివాస్‌రెడ్డి,కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

### ప్రేమించి పెళ్లి చేసుకుని మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రేమించి పెళ్లి చేసుకున్న ఒక యువతి తన భర్త మరో మహిళతో ఫోన్‌లో మాట్లాడుతుండడంతో మనస్థాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, పోలిమల్ల గ్రామానికి చెందిన ఆకుల మనీషా (24), అదే జిల్లా తుంగతుర్తి మండలం, వెంపటి గ్రామానికి చెందిన పులిగుజ్జు సంపత్ (26) స్నేహితులు. నగరంలోని నీలోఫర్ ఆసుపత్రిలో సంపత్ ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తుండగా, మనీషా కూడా అదే ఆసుపత్రిలో పనిచేసేదని తెలిపారు. ఇదే క్రమంలో వీరిద్దరు గత కొద్ది సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని, గత ఏడాది ఫిబ్రవరి 14వ తేదిన ఆర్య సమాజ్‌లో ప్రేమ వివాహం చేసుకుని రామంతాపూర్ కామాక్షిపురంలో ఉంటున్నారని తెలిపారు. కాగా పెళ్లి జరిగిన కొద్ది రోజుల నుంచి సంపత్ కట్నం తీసుకుని రావాలని మానసికంగా, శారీరకంగా వేధించేవాడని, అతనితోపాటు బందువు బోయిన మున్నిత అనే మహిళ కూడా కట్నం తీసుకుని రావాలని వేధించారని తెలిపారు. దీంతో మనీషా వీరి వేధింపుల గురించి తల్లిదండ్రులకు చెప్పి బాధపడిందని తెలిపారు. తల్లిదండ్రులు వారి ఇంటికి రమ్మని చెప్పినప్పటికి కులాంతర వివాహం చేసుకున్నందున తన పుట్టింటికి వెళ్లలేదని తెలిపారు. శనివారం రాత్రి మరో మహిళతో సంపత్ మాట్లాడుతుండడంతో మనీషా మనస్థాపం చెంది ఇంట్లోకి వచ్చి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వాగ్దేవి సంగీత విద్యాలయం గురువు తాడేపల్లి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వీణపై సుధాకర్, వేణువుపై శ్రీ దత్తాత్రేయులు రాంమోహన్, మృదంగంపై జయకుమార్ ఆచార్య, కీబోర్డు కిరణ్ సహకరించారు. సంగీత కళాకారులు సరిత, పద్మ, హైమావతి, శృతి, జనార్దన్, శ్రీకర్, మౌక్తిక, శ్రీనివాస్, అన్నపూర్ణ, ద్రాక్షాయణి, శృతి, శ్రావ్య, లక్ష్మి, అభిలాస్, తదితరులు తమ కీర్తనలతో ఆకట్టుకున్నారు. తులసి దళములతో, నగుమోము, పంచరత్న కృతులు, ఎందరో మహానుభావులు, జగదానందకారక, సాందిచేన్ దుడుకుగల, కనకన రుచిరా తదితర కృతులను ఆలపించారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**అత్తాపూర్ ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** రాజేందర్‌నగర్ ఉప్పరపల్లిలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు యోగానంద సరస్వతి స్వామిజీ,రామచంద్ర గోపాలకృష్ణ మఠం వారి కరకమలములచే ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మైలర్‌దేవ్ పల్లి కార్పొరేట్ తొకల శ్రీనివాస్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉప్పరపల్లిలో అయ్యప్ప స్వామి విగ్రహన్ని ప్రతిష్టించడం సంతోషకరమని ఆ అయ్యప్ప ఆశిస్సులు నియోజకవర్గం ప్రజలపై ఉండాలని వేడుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.అయ్యప్ప స్వామి పంచలోహాల విగ్రహం 5 ఫీట్స్ ఉండడం దేశంలోని మొదటి విగ్రహమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పూజ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు,అయ్యప్ప స్వామి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన
### -పాల్గొన్న స్థానిక నాయకులు



**అత్తాపూర్ ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఆదివారం స్వర్గీయ డాక్టర్స్ సీతారాం జ్ఞాపకార్థంగా చంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ భరత్ రెడ్డి సతీమణి డాక్టర్ నరితా రెడ్డి వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు ఉచితంగా వైద్య అందించడంతో పాటు గుండెకు సంబంధించిన ఈసీజీ టు డి ఈకో టెస్టులో పేషెంట్లకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి వారికి సరియైన సూచనలు చేసి మందుల అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్ ,సుధాకర్ గౌడ్ , జైపాల్ , దత్తు ,కుమార్ యాదవ్ ,తదితరులను డా.భరత్ రెడ్డి సన్మానించి వైద్య శిబిరాని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్‌లో పట్టపగలే దొంగతనం

**అత్తాపూర్ ఫిబ్రవరి23,ప్రభాతవార్త :**

కిస్మత్‌పూర్ లో నడి ఊర్లో ఓ దొంగ పట్టపగలే దొంగతనం చేసి పారిపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది .స్థానికులు, పోలీసులు వివరాల ప్రకారం...మెరుగు జంగయ్య గౌడ్ కు సంబంధించిన ఇంటికి తాళం వేసిన విషయాన్ని గమనించిన దొంగ ఇంట్లో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసి పారిపోతుండగా స్థానికులు గమనించి విడియో తీయడంతో పాటు కేకలు వేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దొంగ కోసం గాలిస్తున్నారు.

## తులాభారంలో పాల్గొన్న భక్తులు



తులాభారం వేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మహాశివరాత్రి అక్షర తులాభార, లక్ష రుద్రాక్షల అభిషేక మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తపేట భవాని క్రాస్‌రోడ్ శ్రీభవాని మందిరంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్రమంలో భాగంగా దేవాలయం చైర్మన్ భావనఋషి, వీరమల్ల కాటంరాజు ఆధ్వర్యంలో వేద పండితుడు కోటేశ్వరరావు పౌరోహిత్యంలో ఆదివారం రూపాయి నానాలు, లక్ష రుద్రాక్షలతో తులాభారం అభిషేక మహోత్సవాన్ని భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించారు. లక్ష రుద్రాక్షల దారుక మహా శివలింగేశ్వరుడికి నరదిష్టి నివారణ అభిషేకాన్ని అఖండ శివ పంచాక్షరి మంత్రము, జపము, తర్పణము, హోమం కార్యక్రమాలతో నిర్వహించారు. అదేవిధంగా మహా మృత్యాంజయ పాశుపత రుద్ర, దుర్గా హోమము, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు.

### ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ ఉపాధ్యాయులపై కేసు నమోదు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన ఒక పాఠశాల కరస్పాండెంట్‌తోపాటు, ఇద్దరు ఉపాధ్యాయులపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో శనివారం పాఠశాల పిఇటి అంజనేయులు కొట్టారనే కారణంతో ఆదే పాఠశాలలో చదువుతున్న ముంగ సంగారెడ్డి అలియాస్ సాయి (14) పాఠశాల నాలుగో అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో పలు విద్యార్థి సంఘాలు, విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు. కాగా మృతుని తండ్రి ధర్మారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ కరస్పాడెంట్ బట్కిరి ధన్‌సాగర్‌తోపాటు, పిఇటి అంజనేయులు, ఆంగ్ల టీచర్ సరితలపై ఉప్పల్ పోలీసులు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఉపాధ్యాయులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. కాగా విద్యార్థి మరణానికి బాధ్యత వహిస్తూ పాఠశాల నిర్వహకులు రూ.12లక్షలు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. రూ.లక్ష నగదు, రూ.11లక్షల చెక్‌లు ఇచ్చారని, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకుని వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### గాడ్గే స్వచ్ఛభారత్ స్ఫూర్తికి మూలపురుషుడు : చిలుక

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** గాడ్గే మహారాజ్ స్వచ్ఛభారత్ స్ఫూర్తికి మూలపురుషుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు.ఆర్కేపురం డివిజన్ పరిధిలోని శ్రీరామకృష్ణాపురం చౌరస్తాలో సంఘసంస్కర్త, పర్యావరణవాది, జంతు ప్రేమికుడు, కుల వివక్షపై పోరాడిన సమాజ సేవకుడు సంతు గాడ్గే బాబా మహరాజ్ 150వ జయంతి సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక కార్యదర్శి పగడాల ఎల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని గాడిగే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాడ్గే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీఖిల్లామైసమ్మ దేవాలయం డైరెక్టర్ పగడాల శ్రీశైలం, యాదవరెడ్డి, పెద్దవూర సైదులు, బొడ్డుపల్లి మహేందర్, లింగస్వామిగౌడ్, అంజన్‌రావు, చిలక రాజు, సాయి, జగదీష్, బొడ్డుపల్లి నగేష్, పగిళ్ల అంజి, సాయి, ప్రశాంత్, విప్లవ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### చదువుతో పాటు క్రీడలు విద్యార్థులకు ముఖ్యం కావాలి: యెల్మేటి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం కావాలని టిపిసిసి కార్యదర్శి, కాంటెస్టెడ్ ఎమె ్మల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో కంబ్యాట్ స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యం లో నిర్వహించిన కరాటే పోటీల ముగింపుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రా లు, మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందనీ తద్వారా విద్యార్థులు బ్యాలం నుండే ఏదో ఒక క్రీడను నేర్చుకోవాలని సూచించారు. స్వయం రక్షణ పొందడానికి కరాటే తదితర మార్షల్ ఆర్ట్స్ ఉపయోగపడుతాయని ఆయన అన్నారు.